తెలంగాణ ప్రజావారధి
ప్రతి అడుగు నిజం వైపు
www.telanganaprajavaradhi.com
తెలుగు దినపత్రిక



హైదరాబాద్ శనివారం 24 - 10 - 2026 ఎడిటర్ : యాదగిరి అవిశెట్టి పేజిలు : 3

# కాంగ్రెస్ దాచారం గ్రామశాఖ అధ్యక్షునిగా పిచ్చిరెడ్డి

ప్రజావారధి/మోత్కూరు

మోత్కూరు మండలం దాచారం కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షునిగా అండెం చిన్న పిచ్చిరెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. శుక్రవారం సర్పంచ్ కర్నె జ్యోతివీరేశం, ఉపసర్పంచ్ భీమనబోయిన అవిలయ్య ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు సమావేశమై గ్రామశాఖ నూతన అధ్యక్షునిగా పిచ్చిరెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్టు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పిచ్చిరెడ్డి పార్టీ సీనియర్ నాయకుడని, నాయకులు, కార్యకర్తల ఏకాభిప్రాయంతో పిచ్చిరెడ్డిని గ్రామశాఖ అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్టు తెలిపారు. కాంగ్రెస్ బలోపేతానికి నాయకులు,



కార్యకర్తలంతా సమన్వయంతో కలిసి పని చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ మంగపండ్ల ధనమ్మమల్లయ్య, మర్రి లింగయ్య, ఇట్టబోయిన కృష్ణ, అంతటి సబితాసంతు, సూరారం పరశురాములు, సూరారం నవీన్, అండెం లక్ష్మీవెంకట్ రెడ్డి, సూరారం పద్మనర్సయ్య, రాంపాక లచ్చయ్య, సూరారం యాదయ్య, వార్డు సభ్యులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బుడిగె కార్తీక్ జన్మదినం సందర్భంగా అన్నదానం




ప్రజావారధి/శాలిగౌరారం

నల్లగొండ జిల్లా శాలిగౌరారం చెందిన బుడిగె శ్రీనివాసులు-నాగమణి దంపతుల కుమారుడు బుడిగె కార్తీక్ జన్మదినం సందర్భంగా ఆయాన్ష్ భార్గవ్ సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో నార్కట్ పల్లి మండలం చెరువుగట్టు పుణ్య క్షేత్రంలో శుక్రవారం పేదలకు అన్నదానం చేశారు. ఆయాన్ష్ భార్గవ్ సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో పిట్టంపల్లికి చెందిన గౌర నాగేందర్ సహకారంతో నిరుపేదలు, వృద్ధులు, అభాగ్యులకు అన్నదాన ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ట్రస్ట్ నిర్వాహకులు నాగేందర్ మాట్లాడుతూ బుడిగె కార్తీక్‌కు హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ ఇలాంటి సేవా కార్యక్రమాలతో పుట్టినరోజును జరుపుకోవడం అభినందనీయమన్నారు. అన్నదానం కంటే మించిన దానం లేదని, ప్రతి ఒక్కరూ తమకు తోచిన సహాయం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.

# నూతన గృహప్రవేశానికి కేటీఆర్‌కు ఆహ్వానం



ప్రజావారధి/మోత్కూరు

మోత్కూరు మండలం పాటిమట్ల గ్రామానికి చెందిన మదర్ డెయిరీ డైరెక్టర్ రచ్చ లక్ష్మీనర్సింహారెడ్డి తన నూతన గృహప్రవేశానికి బీఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను ఆహ్వానించారు. హైదరాబాద్ రాంపల్లిలో నిర్మించిన నూతన గృహప్రవేశం నవంబర్ 1న జరగనుండగా తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్‌తో కలిసి శుక్రవారం హైదరాబాద్ తెలంగాణ భవన్‌లో కేటీఆర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి గృహప్రవేశ ఆహ్వాన పత్రిక అందజేశారు. నూతన గృహప్రవేశ కార్యక్రమానికి హాజరవుతానని కేటీఆర్ చెప్పారని మదర్ డెయిరీ డైరెక్టర్ లక్ష్మీనర్సింహారెడ్డి తెలిపారు.

# దాచారం కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షునిగా శ్రీనివాస్‌రెడ్డి

ప్రజావారధి/మోత్కూరు

మోత్కూరు మండలం దాచారం కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షునిగా ఎడమ శ్రీనివాస్‌రెడ్డిని నియమించినట్టు కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రాచకొండ బాలరాజు శుక్రవారం విలేకరులకు తెలిపారు. డీసీసీ అధ్యక్షుడు బీర్ల అయిలయ్య ఆదేశాల మేరకు, తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ సూచనలతో దాచారం గ్రామశాఖ అధ్యక్షునిగా శ్రీనివాస్‌రెడ్డిని నియమించినట్టు చెప్పారు. నాయకులు, కార్యకర్తలను సమన్వయం చేసుకుని గ్రామంలో పార్టీ బలోపేతం కోసం పని చేయాలని కోరారు. మండల అధ్యక్షునికి తెలియకుండా వేసే కమిటీలు చెల్లవని, అలాంటి వారిపై పార్టీ క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సింగిల్‌విండో చైర్మన్ పేలపూడి వెంకటేశ్వర్లు, కాంగ్రెస్



పట్టణ అధ్యక్షుడు బద్దం నాగార్జున రెడ్డి, నాయకులు బొడ్డుపల్లి కళ్యాణ్ చక్రవర్తి, గడ్డం సోమనర్సయ్య, బండ విజయ్ రెడ్డి, మార్కెట్ డైరెక్టర్ పన్నాల శ్రీనివాస్ రెడ్డి, సింగిల్‌విండో డైరెక్టర్ ఆకుల వెంకటేష్, మాజీ సర్పంచ్ జినుకల మల్లయ్య, మాజీ గ్రామ శాఖ అధ్యక్షుడు పాముునుగుల్ల రవి, బొంగ నరేందర్ రెడ్డి, రవీందర్ రెడ్డి, దొంతరబోయిన రవి, ముంత పరమేష్, కప్పల లింగయ్య, సాదుల అంజయ్య, చిల్లర మల్లేష్, భీమనబోయిన మల్లయ్య, ఆకుల దయాకర్, అండెం రాంరెడ్డి, శ్రీరాముల నవీన్, బట్టమేకల గంగమల్లు, అండెం సంతోష్ రెడ్డి, సాదుల సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

# తమిళనాడు రియల్ ఎస్టేట్ అప్పిలేట్ ట్రిబ్యునల్ పరిపాలన సభ్యుడిగా గోపాల్



## సీఎం విజయ్‌తో మర్యాదపూర్వక భేటీ

**ప్రజావారధి/శాలిగౌరారం**
తమిళనాడు క్యాడర్‌లో చీఫ్ సెక్రటరీ స్థాయి అధికారిగా పనిచేసి రిటైర్ అయిన నల్లగొండ జిల్లా శాలిగౌరారం మండల కేంద్రానికి చెందిన రిటైర్డ్ సీనియర్ ఐఏఎస్ అధికారి డాక్టర్ కూతాటి గోపాల్ కీలక పదవిని చేపట్టారు. ఐఏఎస్‌గా గోపాల్ చేసిన సేవలను గుర్తించిన సీఎం విజయ్ ఆయన్ను తమిళనాడు రియల్ ఎస్టేట్ అప్పిలేట్ ట్రిబ్యునల్ కు పరిపాలన సభ్యునిగా నియమించారు. ఆయన ఆ పదవిలో ఐదేళ్లు పని చేయనున్నారు. బాధ్యతలు స్వీకరించిన ఆయన శుక్రవారం సీఎం జోసెఫ్ విజయ్‌ని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి కృతజ్ఞతలు తెలిపారు. శాలిగౌరారంకు గుర్తింపు తెచ్చిన ఆయన్ను పలువురు అభినందించి శుభాకాంక్షలు చెప్పారు. 1966 ఫిబ్రవరి 10న శాలిగౌరారంలో పేద కుటుంబంలో జన్మించిన ఆయన 1992 బ్యాచ్‌కు చెందిన ఐఏఎస్ అధికారి. కలెక్టర్‌గా, ముఖ్యమైన సంస్థలకు ఎండీగా, పలు శాఖల సెక్రటరీగా, ప్రిన్సిపల్ సెక్రటరీగా, అడిషనల్ చీఫ్ సెక్రటరీగా పనిచేశారు. తమిళనాడు రాష్ట్రంలోనే కాకుండా కేంద్ర ప్రభుత్వంలోనూ సేవలందించారు. రూరల్ డెవలప్మెంట్ అండ్ పంచాయతీరాజ్, ట్రాన్స్ పోర్ట్, హయ్యర్ ఎడ్యుకేషన్, సహకార, ఆహార మరియు వినియోగదారుల రక్షణ మొదలైన శాఖలలో అడిషనల్ చీఫ్ సెక్రటరీ హోదాలో సమర్థవంతంగా పనిచేసి ప్రభుత్వ ప్రశంసలు అందుకున్నారు. 2014 గోల్డెన్ లీఫ్, 2002 గ్రీన్ అవార్డు గ్రహీత కూడా. 2023 ఆగస్టు 17 నుండి 2026 ఫిబ్రవరి 28 వరకు అడిషనల్ చీఫ్ సెక్రటరీగా పనిచేసి ఉద్యోగ విరమణ పొందారు. పదవీ విరమణ అనంతరం ఆయన సేవలను గుర్తించిన తమిళనాడు ప్రభుత్వం ఆయన్ను తమిళనాడు రియల్ ఎస్టేట్ అప్పిలేట్ ట్రిబ్యునల్ కు పరిపాలన సభ్యుడిగా నియమించింది.